www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 199 | బుధవారం | 11 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## గ్రూప్ టు పరీక్షల కు పగడ్బందీ ఏర్పాట్లు



6

### హైకోర్టు న్యాయమూర్తి వివాదాస్పద వ్యాఖ్యలు

## విచారణ చేపట్టిన 'సుప్రీం'..!




తొలిఅడుగు, న్యూఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఆయన ప్రసంగంపై అలహాబాద్ హైకోర్టును సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. విశ్వహిందూ పరిషత్ లీగల్ సెల్ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ అనే సంస్థ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు లేఖ రాసింది. హైకోర్టు జడ్జిపై అంతర్గత విచారణ జరపాలని సంస్థ కన్వీనర్ ప్రశాంత్ భూషణ్ డిమాండ్

2

### పార్లమెంటరీ చరిత్రలోనే

## తొలిసారి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఎగువ సభలో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు.

2





# మంచువారి ఇంట


# మంటలు

- జల్‌పల్లిలోని నివాసం వద్ద ఉద్రిక్తత
- మీడియాపై మోహన్‌బాబు దాడి
- జర్నలిస్టు సంఘాల ఆగ్రహం.. చర్యలకు డిమాండ్
- మోహన్‌బాబు తుపాకీ సీజ్
- విచారణకు రావాలని నోటీసులు

తొలిఅడుగు, హైదరాబాద్ : సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రచ్చకెక్కిన ఇంటి గొడవలు మరింత ముదిరి తారస్థాయికి చేరాయి. మోహన్‌బాబు, ఆయన చిన్న కుమారుడు మనోజ్ మధ్య చోటుచేసుకున్న వివాదం మంగళవారం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద మనోజ్ బౌన్సర్లు, మోహన్‌బాబుకు రక్షణగా ఆయన పెద్ద కుమారుడు విష్ణు నియమించిన బౌన్సర్లకు మధ్య ఘర్షణ జరిగింది. మనోజ్ దంపతులను మోహన్‌బాబు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఆయన గేట్లు బద్దలు కొట్టుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడం ఘర్షణను మరింత పెద్దది చేసింది. ఈ క్రమంలో ఇంట్లో నుంచి బయటికి వచ్చిన మోహన్‌బాబు.. మీడియా ప్రతినిధులపై దాడి చేశా రు. ఈ

2

## ఆటోడ్రైవర్లకు రూ.10 లక్షల బీమా



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లులు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటోవాలాలకు 5 కీలక హామీలిచ్చారు. ఆటోవాలాలకు

2

## పుతిన్‌కు నేనంటే భయం



తొలిఅడుగు డెస్క్ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు తానంటే భయమని, ఇదే విషయాన్ని తాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పానని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. పుతిన్

2

### తెలంగాణలో పర్యటించనున్న

## రాష్ట్రపతి



తొలిఅడుగు, హైదరాబాద్ : ఈ నెల 17 నుంచి ఐదురోజుల పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని సీఎస్ తెలిపారు.

2

### బెదిరింపు కాల్స్

## కేసులో పురోగతి



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపింది. పవన్‌ను చంపేస్తామని హెచ్చరిస్తూ గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్, అభ్యంతరకర భాషతో సందేశాలు రావడంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. రంగంలోకి దిగిన పోలీసులు పురోగతి సాధించారు. ఫోన్ కాల్స్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నూక

2

### మీ ముసుగు

## తీయండి సార్



తొలిఅడుగు, అమరావతి : కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఏపీ ప్రజలను అవమానించినట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అసలు ప్లాంట్ ప్రతిపా దనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా


2

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వానలే

2



## పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి



మొదటిపేజీ తరువాయి
ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

## ఆటోడ్రైవర్లకు రూ.10 లక్షల బీమా

మొదటిపేజీ తరువాయి
రూ. 10 లక్షల బీమా, పిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం అందిస్తామని వాగ్దానం చేశారు. ఆటో డ్రైవర్ నవ్‌నీత్ ఇంట్లో కేజ్రీవాల్, ఆయన భార్య సునీత మంగళవారంనాడు లంచ్ తీసుకున్నారు. నిన్న మా ఇంట్లో ఆటోడ్రైవర్లతో సమావేశమయ్యాను. ఈరోజు నవనీత్ (ఆటోడ్రైవర్) ఇంటికి మధ్యాహ్నం భోజనం కోసం వచ్చాను. ఆటోడ్రైవర్లకు ఐదు హామీలు ఇస్తున్నాను. 2025 ఫిబ్రవరిలో మేము మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. ఇచ్చిన 5 హామీలను ఆ వెంటనే అమలు చేస్తాం. ఆటోడ్రైవర్ కుమార్తెల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు సాయం అందిస్తాం. దీపావళి, హోలి పండుగలకు యూనిఫాం కోసం రూ.2,500 చొప్పున ఇస్తాం. రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తాం. ఆటోడ్రైవర్ల పిల్లలకు ఫ్రీ కోచింగ్ సదుపాయం కల్పిస్తాం. తిరిగి ప్రారంభిస్తాం" అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా ప్రకటించారు. కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి 2025 ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్నాయి. ఆప్‌తో పాటు ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ ఎన్నికల బరిలో ఉన్నాయి. 2020లో 70 స్థానాలకు గాను 62 సీట్లు ఆప్ గెలుచుకుంది. వరుసగా మూడోసారి కూడా అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉంది.

## పుతిన్‌కు నేనంటే భయం

మొదటిపేజీ తరువాయి
తనకు, అమెరికాకు మాత్రమే భయపడతాడని జెలెన్స్కీ పేర్కొన్నాడు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశమైన విషయాన్ని జెలెన్స్కీ సోషల్ మీడియాలో వెల్లడించారు. ట్రంప్ రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలనే బలమైన సంకల్పంతో ఉన్నారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని జెలెన్స్కీ పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు ఎలా పలుకాలనే విషయంపై తామంతా కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. పారిస్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశంలో ఈ అంశంపైనే ప్రధానంగా చర్చించామని వెల్లడించారు. పుతిన్ తనకు, అమెరికాకు మాత్రమే భయపడుతాడని అన్నారు. త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేసిన మేక్రాన్‌కు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లుగా రష్యాతో సాగుతున్న యుద్ధం కోసం బైడెన్ సర్కారు తమకు ఆర్థిక, ఆయుధ సాయం అందిస్తోందని చెప్పారు. అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు ఇప్పటివరకు 62 బిలియన్ డాలర్ల ఆయుధాలు అందాయి.

## విచారణ చేపట్టిన 'సుప్రీం'..!

మొదటిపేజీ తరువాయి
చేశారు. ఆయన న్యాయనైతికత, రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఓ వర్గాన్ని కించపరిచే పదాలను సైతం ఉపయోగించారని లేఖలో ప్రస్తావించారు. వ్యాఖ్యలతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవికి, న్యాయవ్యవస్థకు చెడ్డపేరు వచ్చిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిపై వీహెచ్‌పీ లీగల్ సెల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకు హిందుస్థాన్ నడుస్తుంది తప్పా.. నలుగురిని పెళ్లి చేసుకునే హక్కు ఉంది.. హలాలా చేస్తాం.. ట్రిపుల్ తలాఖ్ ఇస్తాం.. అందుకు మా పర్సనల్ లా అంగీకరిస్తుందని అనలేరని.. ఆ హక్కులు ఇక్కడ పని చేయవంటూ వ్యాఖ్యానించారు. ఆయన తన ప్రసంగంలో కఠ్‌ముల్లా (మూఢ ముస్లిం) అనే పదాన్ని సైతం వాడారు.

# తెలంగాణలో పర్యటించనున్న రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని జీఎంహెచ్ఎంసీని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు పాల్గొన్నారు.

# బెదిరింపు కాల్స్ కేసులో పురోగతి

మొదటిపేజీ తరువాయి
మల్లికార్జున్ అని, మానసిక స్థితి సరిగ్గా లేదని, మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని విజయవాడ పోలీసులు విచారిస్తున్నారు. గతంలో వైజాగ్‌లో నూక మల్లికార్జున్‌పై 354 కేసు నమోదైంది. కాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపింది. పవన్ కల్యాణ్‌ను చంపేస్తామని హెచ్చరిస్తూ ఓ ఆగంతకుడు ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడు. పవన్ కల్యాణ్‌ను ఉద్దేశిస్తూ అభ్యంతకర భాషలో హెచ్చరిస్తూ మెసేజ్‌లు పంపించాడు దుండగుడు. దీంతో పేషీ సిబ్బంది బెదిరింపు కాల్స్, మెసేజ్‌ల గురించి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బెదిరింపు కాల్స్ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే తెలియజేశారు. ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు పెట్టిన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మంచు వారి ఇంట మంటలు

మొదటిపేజీ తరువాయి
దాడిలో ఓ చానల్ ప్రతినిధికి ఫ్రాక్చర్ కాగా, పులువురికి గాయాలు అయ్యాయి. దీంతో జర్నలిస్టు సంఘాలు మోహన్‌బాబు వైఖరిని తీవ్రంగా ఖండించాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. కాగా, జల్‌పల్లిలో జరిగిన ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులు మోహన్‌బాబు, మనోజ్ లైసెన్స్ గన్‌లను స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బుధవారం విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ మోహన్‌బాబుకు రాచకొండ సీపీ నోటీసులు జారీ చేశారు. మోహన్‌బాబు నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు మోహన్‌బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకుముందు తన కుమారుడు మనోజ్‌ను ఉద్దేశించి మోహన్‌బాబు ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. అందులో.. మనోజ్ ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు. భార్య మాటలు విని తప్పుదారి పట్టావంటూ మనోజ్‌ను నిందించారు. ఇంట్లోకి వచ్చే అధికారం, హక్కు మనోజ్‌కు లేవని, తన కష్టార్జితమైన ఆస్తిని తనకు ఇష్టంవచ్చిన వారికి రాసిస్తానని పేర్కొన్నారు.

# ఇప్పటికైనా మీ ముసుగు తీయండి సార్


మొదటిపేజీ తరువాయి
సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతుంది అనడానికి నిదర్శనమని చెప్పారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మౌనంగా ఉండటం వారి చేతకానితనానికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు. కడప ఉక్కు సీమ ప్రజల హక్కు అని షర్మిల తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమే ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చేలా కాంగ్రెస్ సారథ్యంలోని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. విభజన చట్టంలోనూ పెట్టిందని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ విభజన హామీలను కాల రాసిందని మండిపడ్డారు. సీమ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. కడప ప్రజలకు తీరని ద్రోహం చేసిందని.. తిరుపతి వేదికగా కడప స్టీల్ పై హామీ ఇచ్చిన మోదీ తర్వాత సాధ్యం కాదని, సొంత గనులు లేకుండా కష్టమని, లాభదాయకంగా లేదని సన్నాయి నొక్కులు నొక్కారని విమర్శించారు. కడప స్టీల్‌పై మీ వైఖరి ఏంటి ? కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ప్రకటనకు మీరిచ్చే సమాధానం ఏంటి ? అసలు కేంద్రం పరిశీలనలో లేదనడం మీరు సమర్థిస్తారా ? కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా? దీనిపై సూటిగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్‌పై మీ ముసుగు తీయండి సార్ అని వ్యాఖ్యానించారు. అనాడు బీజేపీ మోసం చేసిందని, కేంద్రం సహకరించకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే ప్లాంట్ కడుతుందని ఒకసారి మీరు కొబ్బరి కాయ కొడితే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు సార్లు టెంకాయలు కొట్టారని అన్నారు. నాలుగు సార్లు శంకుస్థాపన జరిగి ఒక్క అంగుళం కూడా ముందుకు కదలని ప్రాజెక్టు ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది కడప స్టీల్ మాత్రమే అని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలో ఉందంటే మీ మద్దతు తోనే అని చంద్రబాబును ఉద్దేశించి షర్మిల అన్నారు. మీకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మోదీ ఇచ్చిన పదవులు ముఖ్యం కాకపోతే, విభజన హక్కు ప్రకారం కడప స్టీల్ ను కేంద్రం నిర్మించి ఇచ్చేలా ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేకుంటే భేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి బీజేపీ కి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం సహాయం లేకుండా రాష్ట్రమే నిర్మించే పనికి మోదీకి భజన చేయాల్సిన అవసరం ఉందా.. తేల్చుకోవాలని హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వానలే

తొలిఅడుగు, హైదరాబాద్ : నైరుతి బంగాళాఖాతంలోని ఏర్పడిన అల్పపీడనం తీవ్రరూపం దాల్చింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గురువారం నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశించి శ్రీలంక, తమిళనాడు తీరం దిశగా పయనిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ నెల 13 వరకు అకడకడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. 14న లేదా 15న మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు అంచనా వేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కాగా, హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, ఉదయం వేళల్లో పొగమంచు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. భీంపూర్ మండలం అర్లి(టీ)లో మంగళవారం 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలోనే అతి తక్కువ ఉష్ణోగ్రతగా రికార్డయ్యింది.

# చేతి గుర్తు కోసమే తెలంగాణ తల్లి విగ్రహ మార్పు

- బతుకమ్మ తొలగింపు తెలంగాణ అస్తిత్వ కనుమరుగు కోసమే
- తెలంగాణ తల్లి రూపం మార్చడం దారుణం
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం





తొలిఅడుగు, శేరిలింగంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. కుట్రలకు పాల్పడటమే కాకుండా ప్రజాభిప్రాయన్ని పట్టించుకోవడం లేదన్నారు. సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను తాము తిరస్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడం దారుణమని మండిపడ్డారు. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని, అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తును పెట్టడంపై నిలదీశారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకంను నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను, కేసీఆర్ పాలన ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుటిల ప్రయత్నాలు సాగవన్నారు. విగ్రహం నమూనాను మార్చినందుకు నిరసనగా పాలాభిషేకం చేసినట్లుగా వెల్లడించారు.

ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం సరికాదన్నారు. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయని... కానీ పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అన్నారు. అలాంటి బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి తొలగించారని, ఇది మంచి పద్ధతి కాదని వెల్లడించారు. ప్రజల తరుపున భారాస పోరాడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బతుకమ్మను తొలగించడం అంటే తెలంగాణ పోరాట, చైతన్యం అస్తిత్వాన్ని కనుమరుగు చేయడమేనన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ఉద్దేశపూర్వక నిర్ణయాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ ఒప్పుకోదన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నే నామా రూపాలు లేకుండా ప్రజలు చేయాలనే కసితో ఉన్నారని ఆయన అన్నారు. కక్ష సాధింపులకు పోతున్న కాంగ్రెస్ చర్యలపై, ప్రజా వ్యతిరేక విధానాలపై మరింత పోరాటం చేస్తామన్నారు.

## చందానగర్ 110 డివిజన్ నూతన అధ్యక్షుడిగా మధు కుమార్ ఉప్పుటూరి గెలుపు.





తొలి అడుగు, చందానగర్ : యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నుండి ఉప్పుటూరి మధు కుమార్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్‌గా గా తన మీద నమ్మకం ఉంచి గెలిపించిన అన్ని వర్గాల యువతి యువకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. యువత ఇచ్చిన విజయంతో మరింత బాధ్యతాయుతంగా నడుచుకుంటానని తెలిపారు. చందానగర్ లోని 110 డివిజన్ లో అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం మరింత శ్రద్ధగా ఉంటానన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ యువతీ, యువకుల నమ్మకాన్ని కాపాడుకుంటూ.. అన్ని వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని వివరించారు.

# మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

- పౌర సమాజం చురుకైన పాత్ర పోషించాలి
- ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంపై అవగాహన






తొలిఅడుగు శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ %ూ%. కవిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగపు ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..వారికి అవగాహన కల్పించారు." మానవ హక్కులనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 10తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమును ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం 'మా హక్కులు, మన భవిష్యత్తు ఇప్పుడే' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబరు 10వ తేదీన 423(%×%) మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపిందని వివరించారు. అప్పటినుండి ప్రపంచ దేశాలన్నీ డిసెంబరు 10నాడు మానవ హక్కుల దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా మారిందన్నారు. హక్కులనేవి రెండు విధాలుగా ఉంటాయి. జన్మతః లభించేది - జీవించే హక్కు, రాజ్యాంగ పరంగా లభించే హక్కులు" అని అన్నారు. "మానవ హక్కులు అంటే కేవలం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశాలే కాదు. సార్వత్రిక సమసమాజ శైలికి చెందినవని అటువంటి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాలదన్నారు. మానవహక్కుల ఉద్యమం 1970వ దశకంలో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజవాదులు ( సామ్యవాదులు) ప్రధానంగా ఐక్యరాజ్యసమితి మరియు లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమయినది. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ప్రజలలో అశాంతి చేసుకోవడం వలన ఇటువంటి ఉద్యమాలు ప్రారంభమవుతాయి. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి. కానీ అనేక సందర్భాలలో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదని సాటి మనిషిని మనిషిగా కూడా చూడటం లేదన్నారు. కొన్ని సందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరించివేస్తుంది. పరువు హత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనలు ఇలా అనేక రకాల వార్తలు మనం నిత్యం చూస్తూనే ఉన్నామని కొంతమంది మనుషులలో ఇంకా జాతి, భాష, ప్రాంత, లింగ, కులమత విభేదాల జాడ్యం వీడలేదన్నరు. వీటి కారణంగానే మానవ విలువలు నానాటికీ అడుగంటిపోతున్నాయి. ఈమధ్య కాలంలో బీద, ధనికులని ఆర్థిక అసమానతల వల్ల కూడా చిన్న స్థాయి వారిని కించపరచడం ఎక్కువగా చూస్తున్నామన్నారు. ఆనాటి కొంతమంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా మానవ హక్కులు ఉద్భవించాయని గుర్తు చేశారు. మనుషుల జీవితాలకు తగిన భద్రత కల్పించేందుకే 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసింది. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్షకు లోనుకాకుండా ప్రశాంతంగా జీవించడం అన్నారు. జాతి, మత, రాజకీయ, వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందికి గురి కాకూడదన్నారు. మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలు జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ మరియు ఇతర కారణాలతో వివక్ష లోనుకాకుండా జీవనం గడపాలి. చిత్రహింసలు, కృరత్వంనుండి బయటపడటం. వెట్టిచాకిరి, బానిసత్వం వంటి దురాచారాల నుండి రక్షణ పొందడం. నిర్బంధము లేని జీవన విధానం ఉండాలి. స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి. సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలన్నారు. బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి. విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి. భావ ప్రకటన, స్వాతంత్ర్యపు హక్కు ఉండాలి. ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు ఉండాలి. 1993లో మానవ హక్కుల అభివృద్ధి, పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ఒక హై కమిషనర్ ను నియమించింది" అని అన్నారు. భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణకై 1993లో చట్టాన్ని ఆమోదించారు. భారత ప్రభుత్వం 1993 అక్టోబరు 12వ తేదీన మానవ హక్కుల కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ చట్ట బద్ధమైన, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. కానీ దీనికి రాజ్యాంగ భద్రత లేదు. ఈ కమీషన్ రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యతను చేపడుతుంది. జాతీయ మానవ హక్కుల కమిషనులో ఒక ఛైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు. ఛైర్మనుగా నియమితుడయ్యే వ్యక్తి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీవిరమణ చేసిన వారై ఉండాలి. ఒక సభ్యునిగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన వారై ఉండాలి. మరొక సభ్యుడు ఏదైనా హైకోర్టు నుండి పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన వారై ఉండాలి. మిగిలిన ఇద్దరు సభ్యులు మానవ హక్కుల రంగంలో పరిజ్ఞానం ఉన్న వారై ఉండాలి. పై సభ్యులతో పాటు మరో నలుగురు పదవి రీత్యా సభ్యులుగా ఉంటారని జాతీయ మానవ హక్కుల ఛైర్మన్, సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడని వివరించారు. వీరి నియామకంలో ప్రధానమంత్రి అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ సలహా ఇస్తుంది. మిగిలిన అయిదు మంది సభ్యులు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, లోకసభ మరియు రాజ్యసభలలోని ప్రతిపక్ష నాయకులు, లోక్ సభ స్పీకర్ మరియు కేంద్రం హోంశాఖ మంత్రి. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ మరియు సభ్యుల పదవీకాలం 5 సంవత్సరములు లేదా సభ్యునికి 70 సంవత్సరముల వయసు వచ్చే వరకు ఏది ముందయితే అది వర్తిస్తుంది. అవసరమైన సందర్భంలో వీరిని తొలగించే అధికారము రాష్ట్రపతికి ఉంటుంది. ఇలానే రాష్ట్రాలలో కూడా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉంటుంది. ఈ కమీషన్ ను గవర్నర్ గారు నియమిస్తారు. దీనిలో ఒక ఛైర్మన్, ఇద్దరు కమీషన్ సభ్యులు ఉంటారు. వారు కూడా రాష్ట్ర హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని ఛైర్మన్ గా నియమిస్తారు. సభ్యులలో ఒకరు రిటైర్డ్ న్యాయమూర్తి మరియొకరు మానవ హక్కులలో పరిజ్ఞానం ఉన్నవారు. రాష్ట్ర స్థాయిలో కూడా ముఖ్యమంత్రి అధ్యక్షతన విధానసభ స్పీకర్, రాష్ట్ర హోంమంత్రి, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉంటారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ యొక్క నియమాలన్ని వీరికి కూడా వర్తిస్తాయి. మానవ హక్కుల కమిషన్ విధులు. మానవ హక్కులను పరి రక్షించడం. కారాగారంలో ఉన్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించే విషయాలపై మార్గదర్శకాలు ఇవ్వడం. మానవ హక్కుల రంగంలో పరిశోధనలు చేపట్టడం లాంటివి" అని అన్నారు. "మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమీషన్ బాధ్యత వహిస్తుంది. ప్రతి ఒక్కరూ కూడా మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. పౌర సమాజం కూడా చురుకైన పాత్రను పోషించాలి" అని తెలిపారు. మానవహక్కుల ఉద్యమం లో అనేక ప్రభుత్వేతర సంస్థలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రముఖమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ పెన్సిపల్. డాక్టర్ అభిజిత్ , అధ్యాపకులు వి సత్యప్రకాష్ , ప్రజ్వల , జ్యోతిర్మయి విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, , శివరామకృష్ణ అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జేపీ తండా గ్రామంలో చౌక ధరల దుకాణం ప్రారంభం



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో చౌక ధరల దుకాణం ( రేషన్ షాపు ) షాప్ నం. 3820032 మంజూరు అవ్వడం జరిగింది. మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో ఇట్టి షాప్ ను ఈ రోజు ప్రారంభించడం జరిగింది. అనంతరం బిక్షపతి నాయక్ మాట్లాడుతూ ఎన్నో రోజుల కల నెరవేరిన వేళ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. షాప్ ను గ్రామ ప్రత్యేక అధికారి టి దేశ్ రెడ్డి ఎం ఈ ఓ, ఆర్ ఐ జయసూర్య ,పంచాయతీ కార్యదర్శి అమర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజ మాజీ సర్పంచ్ భూక్యా బిక్షపతి నాయక్ , ప్రధానోపాధ్యాయులు చంద్రం ,లక్ష్మణ్ నాయక్ , వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు, కుల పెద్దలు, భాస్కర్, రమ, కనకయ్య, బాలరాజు,లాలు,రవి,రేషన్ కార్డు దారులు తదితరులు పాల్గొన్నారు. రేషన్ షాపు మంజూరు చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుళ్ల మృతి కలిచి వేసింది

**– రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోలీసు రాజులు**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : ఇటీవల రోడ్డు ప్రమాదం లో కానిస్టేబుళ్ల మృతి పట్ల సిద్దిపేట జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ వద్ద కానిస్టేబుళ్ల మృతి పట్ల 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలీస్ రాజులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి నవీన్, వెంకట్ పరంధాములు మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ ఉద్యోగం పట్ల ప్రేమతో కానిస్టేబుళ్లుగా విధులను నిర్వర్తించడం లో పోలీస్ డిపార్ట్ మెంట్ విలువలకు కట్టుబడి పని చేసారని అన్నారు. వారికి ఎంతో సర్వీస్ ఉంది. కానీ విధి వారిని రోడ్డు ప్రమాదంలో కాటేసిందని అవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ సంఘం నాయకులు వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటాద్రి, మల్లయ్య, చంద్రయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ట్రోఫీ ప్రారంభం



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, డిసెంబర్ 10 : మంగళవారం నంగునూర్ మండల్ కేంద్రంలో జరిగిన సీఎం ట్రోఫీ లో భాగంగా జూనియర్ కాలేజీ నంగునూర్లి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా లిదేవులపల్లి యాదగిరి హాజరయ్యారు. లివాలీబాల్, కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లిఎంఈవో దేశిరెడ్డి , ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, %ూ. ఱ% రాజగోపాల్ పేట్ ఆసిఫ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కిషన్, నంగునూర్ గ్రామ కార్యదర్శి చంద్రకళ లి , నంగునూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు మండల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, గౌరబోయిన సంపత్ కుమార్, దాసరి కిషన్, చెలికని యాదగిరి, తుపాకుల శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, రాగుల కృష్ణ, అనరాజ్ రాజు, నంగునూర్ మండల్ ఉపాధ్యక్షులు శివప్రసాద్, శ్రీకాంత్, చింటూ,నీలా చందు, దేవులపల్లి శివ, పెర్మనీ రాకేష్,నవీన్ మండల్ కార్యకర్తలు క్రీడాకారులు, మండలం పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ మను చౌదరి**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించి అర్జిదారులకి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా అదికారులను ఆదేశించారు. సోమవారం వాయిదా తర్వాత మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రజావాణి అర్జిదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో పిర్యాదులు తీసుకోవడమే కాకుండా సత్వరమే పరిష్కరించి అర్జి దారునికి న్యాయం చేయాలని సూచించారు. అధికారులు వారం లోపు పరిష్కరించిన అర్జీలకు నివేదిక అందించాలన్నారు. బాధితులు ఎంతో ఆశతో అర్జిలు పెట్టుకోవడానికి కార్యాలయంకి వస్తున్నారని వారికి తగిన సేవ అందించడమే మన ముఖ్యమైన విధిగా భావించి పని చేయ్యాలని



అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలిపి 36 పిర్యాదులు వచ్చాయి. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందికి రూ 31 వేల జరిమానా

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 23 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 23 మందికి ? 31,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయాలు చేసేవారిని చరిత్ర క్షమించదు :



తెలంగాణ ఉద్యమకారుడు
దూదేకుల నజీర్ కన్నీటి ఆవేదన

తొలి అడుగు, హత్నూర, డిసెంబర్ 10 : కాసాల గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుని ఆవేదన 2004 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి రూపకల్పన గుర్తుకు రాలేదా రాష్ట్ర ఏర్పడి పది సంవత్సరాల తర్వాత చరిత్ర రూపురేఖలు మార్చే రోజు వస్తుందని అనుకోలే అంటున్నారు అప్పటి తెలంగాణ తల్లి నెత్తిన కెరటం మేడనిండా బంగారు మణిహారం నడుముకు వడ్డాణం చేతిలో బతుకమ్మ జొన్న వరికాకులతో దేవతలా ఉండే తల్లి తెలంగాణ తల్లి ప్రాధన్నార నిన్న కాంగ్రెస్ ఆవిష్కరించిన తల్లి తెలంగాణ తల్లి తెలంగాణ లేదు కాంగ్రెస్ తల్లిగా ఉందని అన్నారు అలాగే గరీబ్ తల్లిగా ఉంది విగ్రహాలను మార్చడం కాదు ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చడం ముఖ్యం ఉద్దేశం ఉండాలి తెలంగాణ ఉద్యమంలో ఎన్నడూ కలిసిరాని ఎనుముల రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనని వ్యక్తి ఉద్యమకారులపై రైఫల్ చూపించి ఉడికించిన వ్యక్తి తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంస్కృతి సాంప్రదాయాలకు ఆటపాటలకు కావలసిన మేధావులు కవులు కళాకారులు సలహాదారులు సూచనల మేరకు విగ్రహాన్ని రూపొందించిన తెలంగాణ తల్లి ఉండే తల్లిని నిలువెత్తు రూపంతో తలపై కిరీటం కుడి చేతిలో బతుకమ్మ ఎడమ చేతిలో జొన్న మొక్కజొన్న కంకులతో నడుముకు వడ్డాలం మెడలో బంగారు ఆభరణాలతో ఉండే తెలంగాణ తల్లి నీ మార్చి ఇప్పుడు కాంగ్రెస్ తల్లిలా లేదంటే తెలంగాణ గదిబు తల్లిగా ఆభరణాలు లేవు రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం విడ్డూరమని ఇప్పుడు విగ్రహాన్ని మార్చారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలను కూడా గరీబోళ్ల గా మారుస్తారేమోనని బాధపడుతున్నారు తెలంగాణ తల్లి చరిత్ర క్షమించదని టిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు దూదేకుల నజీర్ చెప్పారు.

## దాడి ఘటన కేసులో నేరస్తునికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, 2000, రూపాయల జరిమానా

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్, కేసు వివరాలు తెలియపరుస్తూ 2016 సంవత్సరంలో పై నేరస్థుడు వ్యవసాయ పొలం వద్ద జరిగిన గొడవలో పాత కక్షలు మనసులో పెట్టుకొని జంగిటి సత్తయ్య మరియు అతని భార్యను కట్టెలతో కొట్టి గాయపరిచినాడు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ఈరోజు సిద్దిపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.తరణి గారు కేసు విచారణ జరిపి పై నేరస్తునిపై నేరం రుజువైనందున 6 నెలల సాధారణ జైలు శిక్ష, 2,000/- రూపాయల జరిమానా విధించారు. పై నేరస్థునికి శిక్ష పడడంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రూపా రెడ్డి, అప్పటి ఎస్ఐ గోపాలరావు, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ లోకేష్, కోర్టు కానిస్టేబుల్ రవికుమార్, కీలకంగా కీలకంగా వ్యవహరించాలని రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్ తెలిపారు.



# ప్రజావిప్లవకారుడు పండుగ సాయన్న

**– పండుగసాయన్న చరిత్రను చేరపాలని చూసిన పెత్తందారులు**

తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 10 : ప్రజా వీరుడు సాయన్న ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రీన్ కాలనీ ముదిరాజ్ చౌరస్తాలో గల శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గారి చౌరస్తాలో పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ముదిరాజ్ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతు భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలోని ఉద్య మాలు, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగు బాట్లు ఒక సమాంతర చరిత్ర. ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వాడు పండుగ సాయన్న. పండుగ సాయన్న 18వ శతాబ్దం చివరలో జీవించిన "ప్రజా వీరుడు.". పేద ప్రజలకు దానధర్మాలు చేసిన కర్ణుడిగా, తెలంగాణ రాబిన్ హుడ్గా, ప్రజా వీరుడుగా తెలుగు ప్రజలకు సుపరిచితుడు సాయన్న అన్నారు. ప్రజలను వెట్టి చాకిరి పేరుతో హింసిస్తూ, అక్రమ పన్నులను వసూలు చేస్తూ, ప్రజల మాన ప్రాణాలను హరిస్తున్న దుర్మార్గుల ఆట కట్టించాడు. ఆనాటి నిరంకుశ నిజాం అధి కారాలను ప్రశ్నిస్తూ, వారికే సవాళ్ళుగా మారి, తన సొంత పాలన ద్వారా నూతన వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయ త్నం చేశాడు. కరువు కాలంలో ప్రజలు కష్టపడి పండించిన పంటలను సైతం, స్థానికంగా ఉన్న దొరలు ఏదో ఒక సాకుతో జప్తు చేసేవారు. అలాగే సాయన్న పంటను కూడా, దొరలు జప్తు చేశారు. పైగా తమ అనుమతి లేకుండా పంట పొలంలో బావి తవ్వించాడని నేపంతో సాయన్న తండ్రిని స్థంభానికి కట్టేసి కొట్టారు. ఈ అన్యాయాలను, అవమానాలను చూసిన సాయన్న కోపంతో ఊగిపోయి వారిని ఎదిరించటానికి సాయుధ దయ్యాడు. కొంతమంది స్నేహితులతో కలిసి సాయుధ దళాన్ని ఏర్పాటు చేసుకున్నాడు.

భూస్వాములు, దొరలు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జంగు జలాల్ ఖాన్ మీనుసాబ్ ఆధ్వర్యంలో కుట్ర పన్ని, పండుగ సాయన్న దళంలోని ద్రోహులను పంపించారు. వారి సాయంతో నిజాం సైన్యం సాయన్నను చుట్టిముట్టి అరెస్ట్ చేశాయి. నిజాం సర్కారు ప్రజల డిమాండ్కు తలవంచి 'మార్ మత్ చోడో' (చంపకండి వదిలేయండి) అని హుకుం జారీ చేసింది. కానీ ఈ ఉత్తర్వులను మార్చి మరణశిక్ష విధించారు. 1890 డిసెంబర్ 10న సాయన్న తలనరికి, జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న తిర్మల దేవుని గుట్టపైకి విసిరే శారు. తమ నాయకుడు ప్రాణాలతో లేడనే విషయం తెలుసుకున్న ప్రజల దుఖాన్ని చూసి రాళ్లగుట్ట సైతం రోదిం చింది. పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయ కులు 12 మెట్ల కిన్నెరపై వీరోచితంగా గానం చేస్తారు. పండుగ సాయన్న మరణించిన రోజును మర్చిపోకుండా వేలాదిమంది ఆయన సమాధి దగ్గరకొచ్చి నివా ళులర్పిస్తారు.




సంచార జాతుల, దళిత, బహుజన కళాకారులు ఊరూరా తిరుగుతూ సాయన్న చరిత్రను గానం చేస్తారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ యువత రాష్ట్ర అధ్యక్షులు పడిగె ప్రశాంత్ ముదిరాజ్ చిన్నకోడూరు వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య రాష్ట్ర నాయకులు జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్. సుతారి రాజు ముదిరాజ్ పడిగే లింగం ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలనుసారం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ ) ద్వార నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజల సహకారంతో క్షేత్రస్థాయి మరియు మండల అధికారుల ద్వారా ప్రజల్లో పారిశు ధ్యం పైన అవగాహన కల్పించడం, ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం తోపాటుగా ఈ క్యాంపెయిన్ లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లను అలంకరించుకున్న వారిని గ్రామ, మండల స్థాయిలో గుర్తించి వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం,ప్రజల్లో పారిశుధ్యం పై అవగాహనా కల్పన– "ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లను, ప్రజా స్థలాలో మరుగుదొడ్లను పరిశుబ్రంగా ఉంచడం", మరుగుదొడ్డి అనేది కేవలం ఒక అవసరమే కాకుండా అది మన జీవితాల్లో ఒక భాగం మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటాము మన వ్యక్తిగత మరుగుదొడ్డిలను కూడా అంత పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మనకు వ్యక్తిగత పరిశు భ్రత అలవర్చుకోవడమే కాకుండా ఎలాంటి వ్యాధులు కూడా దరిచేరకుండా ఉంటాయి. మరుగుదొడ్డి వాడిన ప్రతిసారి సబ్బుతో చేతి చేతులు కడుక్కోవడం మరియు మరుగుదొడ్డిని పరిశు భ్రంగా చేసుకోవడం ద్వారా, ఎలాంటి అనారోగ్యాలకు, వ్యాధులు గురికాకుండా ఉండడం జరుగుతుంది, ఇ సందేశాన్ని క్షేత్రస్థాయి అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో మరియు పాటశాలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్డిని శుభ్రంగా ఉంచుకొని అలంకరించుకున్న వారికి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో సన్మానం చేయడం జరిగింది అలాగే మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆధ్వర్యంలో




పారిశుధ్య కార్మికులకు మరియు వ్యక్తిగత మరుగుదొడ్డి అలంకరించుకున్న వారికి సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వాలు, త్రాగునీరు మరియు పారిశుధ్యం మానవ హక్కులగా గుర్తించడం జరిగిందని, ఇందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలందరికీ సౌకర్యంగా ఉండేలా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ సౌకర్యాలు గృహాలతో పాటుగా అన్ని ప్రజా స్థలాలు, పాఠశాలలు, అంగన్వాడీల్లో కచ్చితంగా ఉండి, వినియోగించుకోవాలని సూచించారు. త్రాగు నీరు మరియు మరుగుదొడ్లు అవసరమైన చోట గుర్తించి వెంటనే అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో నిర్వహించిన అధికారులను ఇందుకు సహకరించిన ప్రజలను అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా రెవిన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి జయదేవ్ ఆర్య, పంచాయతీ అధికారి దేవకీ దేవి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ నిధుల గోల్మాల్




తొలిఅడుగు, హత్నూర, డిసెంబర్ 10 : మండలంలోని దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో నిధులు గోల్మాల్ అయ్యాయని బిజెపి సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్ల మహేష్ అన్నారు. దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి పల్లె బాలరాజు చేస్తున్న అవినీతిపై వివరాలనువెల్లడించారు. గ్రామపంచాయతీ పరిధిలో గ్రామకంఠం ఓనర్ షిప్ సర్టిఫికెట్, ఎవరైనా గ్రామస్తులు అర్జి పెట్టుకుంటే వారి వద్ద రకరకాల సాకులతో వేలకు వేలు గుంజుతున్నాడని అన్నారు. ఇదే కాకుండా గణపతి నిమజ్జనం పేరుతో లైటింగ్, శానిటైజింగ్, సీసీ కెమెరాల కోసం, ఖర్చు పెట్టామని నిధులు డ్రా చేశారని తెలిపారు. ఆ పనులు గ్రామానికి చెందిన యువకులు ఫ్రీగా చేశారని, డబ్బులు ఖర్చు పెట్టామని తెలపడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. గతంలో లక్షలకు లక్షలు ప్రైవేటు వ్యక్తుల పేరు పైన డ్రా చేయడం ఏమిటని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీకి, సర్పంచికి, ఉమ్మడి అకౌంటు ఉండగా అమౌంట్ ఎల వేరే వ్యక్తుల పేరుపైన డ్రా చేస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో రెండు సంవత్సరాలు పనిచేసిన గ్రామ కార్యదర్శి మళ్లీ ఇదే గ్రామ పంచాయతీకి ట్రాన్స్ఫర్ చేయించుకున్నారని, గ్రామపంచాయతీలో పనిచేసే కాంట్రాక్ట్ లేబర్ ల పేరు పైన లక్షల లక్షలు డ్రా చేయడం ఏంటి ఇది గ్రామపంచాయతా ప్రైవేట్ సంస్థనా? అసలే గ్రామపంచాయతీలో పని చేయని వ్యక్తుల పేర్ల పైన లక్షలకు లక్షలు విత్ డ్రా చేశారు. ఎవరా కుమ్మరి బాలమని, ఎవరు ఈ శ్రీలక్ష్మి దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఈ దోపిడీ వ్యవహారాన్ని అన్ని ఆధారాలతో బయటపెట్టిన బిజెపి నాయకులు అయితే చాటుమాటుగా జరుగుతున్న ఈ అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు .

# పెంబర్తి గ్రామానికి ఎక్స్ప్రెస్ బస్సులు రిక్వెస్ట్ స్టాప్ ఇవ్వాలి

తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 10 : పెంబర్తి గ్రామ స్టేజి వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు రిక్వెస్ట్ స్టాపు కింద ఆపాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసినట్లు గ్రామస్థులు తెలిపారు. జనగామ శాసనసభ్యుడు డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ డిపో మేనేజర్ స్వాతికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సిద్దిలింగం ,చిన్నబోయిన రేఖారాజు,ఎండీ జహీర్,బండ రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామ్రుతాలతో అభిషేకం చేశారు. మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీమార్గం రాజమార్గం
- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని కమిషనర్ అనురాధ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సీఈఐఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగింత

**– సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు**




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : ఈ సందర్భంగా సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ జూకంటి శ్రీకాంత్ జటో సంపత్ అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు ఎం ఈ ఐ నంబర్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జజరిగింది. రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## 13 న సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు అర్చేర్ల ఎంపిక




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 10 : ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ – జూనియర్ ఆర్చరీ చాంపియన్ షిప్ రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో పాల్గొనుటకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చర్లను ఎంపిక 13 వ తేదీన సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరుగును అని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 13-12-2024 తేదీ ఉదయం 9 గంటలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ ఆర్చరీ గ్రౌండ్ నందు హాజరు కావలని మరియు ప్రతి ఆర్చర్ ఫోటో, ఆధార్ కార్డు , జనన ధ్రువపత్రం తీసుకోని రావలెలని తెలిపారు.

# గ్రూప్ టు పరీక్షల కు పగడ్బందీ ఏర్పాట్లు





తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్ష అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు సంభందించి చిప్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆపిసర్, రూట్ ఆపిసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలిస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ విపి. రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్ సి గ్రూప్-2 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....

జిల్లాలో 37 సెంటర్లలో 13,714 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్ష రాయనున్నారని, ఆయా సబ్జెక్ట్ ల వారీగా 4 పేపర్లు ఆదివారం డిసెంబర్ 15వ తేది ఉదయం 10 గంటల నుండి 12:30వరకు జనరల్ స్టడీస్%ఒ% జనరల్ అబిలిటి పేపర్-1, మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు హిస్టరీ-పోలిటి-సోసైటి పెపర్-2, సోమవారం డిసెంబర్ 16 వతేది ఉదయం 10గంటల నుండి 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్మెంట్ పేపర్-3 పరీక్ష, మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు తెలంగాణ ముమెంట్ మరియు స్టేట్ ఫార్మేషన్ పెపర్-4, నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు తెలిపారు. జిల్లా కేంద్రంలో 4 రూట్ లుగా విభజన చేశాక రూట్ అధికారులు మీకు కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోని పరిక్ష రోజు స్ట్రాంగ్ రూం నుండి పరిక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తీసుకెళ్ళడం విత్ పోలిస్ ఎస్కార్ట్ సహయంతో పూర్తి బాధ్యత మీదే. పరిక్ష సమయానికి అరగంట ముందే గేటు ముసెస్తారు. పరిక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు ఓన్లీ సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది. పరిక్ష కేంద్రం వద్ధ రెండు ప్రదేశాల్లో చెక్ చెస్తారు. ఏ సెంటర్లో అయున కొంత మంది అభ్యర్థులు పరీక్ష రాయకుండా ఏదైన సమస్య తలెత్తిన, మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన వెంటనే ఆయా ఫ్లైయింగ్ స్క్వాడ్ మిగితా వారికి పరీక్ష రాయడంలో ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలి వినని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కంటి చుపు లేని వారికి అవసరం అయున వారికి టిజిపీఎస్సి మార్గదర్శకాలు ప్రకారం స్క్రైబ్ లను ఇవ్వడం జరుగుతుంది. డిసెంబర్ 15,16 రెండు రోజులు ఎలాంటి కరెంట్ కోతలు లేకుండా చూసుకోవాల విద్యుత్ శాఖ అధికారులకు, ప్రతి సెంటర్ వద్ద ఒక ఆశా ఎఎన్ఎం తో కూడి హెల్త్ సంబంధిత సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ఆర్టీసి అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలిస్ అధికారులు పరిక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమలు మరియు చుట్టు ప్రక్కన ఎలాంటి వాహనాలు పార్కింగ్ అలాగే పరిక్ష కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు, ప్రిస్కింగ్ ప్రక్రియ, పోలిస్ ఎస్కార్ట్ అందించాలని పోలిస్ నోఢల్ ఆపిసర్ అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ కి తెలిపారు. అందరు అధికారులు సమన్వయంతో టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసెలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**



తొలి అడుగు, శివంపేట్, డిసెంబర్ 10 : గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎం.శంకర్ అనారోగ్య రిత్య ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయానిధికి ధరకాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?45,000/బి నలభై ఐదు వేల రూపాయలు గల చెక్కును అలాగే అదే గ్రామానికి చెందిన టీ.సత్యనారాయణకు మంజూరైన ?21,000/బి ఇరవై ఒక్క వేల రూపాయల చెక్కును భాదితుల కుటుంబ సభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ తో ఎంతో మేలుజరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, రమేష్ గౌడ్ , రాజా రమణ గౌడ్,వెంకట్ రెడ్డి ,గూడూరు యాధాగౌడ్ , దలావత్ రాజు నాయక్, సారరామా గౌడ్, చింత స్వామి , మానయ్య,చంద్రకళ శ్రీశైలం యాదవ్, కుంట లక్ష్మణ్ , సలీం సమీర్ ,సాకేత్ , నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది...

# హుస్నాబాద్ మినీ స్టేడియంలో సీఎం కప్ ప్రారంభించిన మంత్రి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 10 : హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో సీఎం కప్పు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సీఎం కప్పులో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ వర్సెస్ పోతారం కబడ్డీ మ్యాచ్ తిలకించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడానికి ఇదొక వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మునిసిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అనిత, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీఓ, ఎమ్మార్వో, ఎంఈఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర

**- ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

తొలి అడుగు, హత్నూర, డిసెంబర్ 10 : హత్నూర మండలం కాసాల 12 వార్డు చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల పైకి తుపాకులను గురిపెట్టిన నాయకులు నేడు తెలంగాణ ప్రజల అస్తిత్వం, తెలంగాణ బహుజనుల గురించి మాట్లాడడం వారికే చెల్లిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కాసాల 12వ వార్డు చౌరస్తా లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ సమయంలో తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుడు మాజీ రాష్ట్ర వికలాంగుల అధ్యక్షుడు పొట్టి జనార్ధన్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా, సీమాంధ్ర నాయకులతో చేతులు కలిపి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగారిచేందుకు ప్రయత్నించిన నాయకులు నేడు తెలంగాణ సంస్కృతి గురించి, ఉద్యమకారుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహాని చూస్తే ఎవరికైనా ఏ భావన వస్తుందో అందరికీ తెలుసని, అభయాస్తమంటే ఏ పార్టీ గుర్తుతో మనము చర్చించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. నాడు మాజీ సీఎం కెసిఆర్ ఎంతోమంది మేధావులు, కళాకారులు, రచయితలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారుల అభిప్రాయాలను, క్షుణ్ణంగా చర్చలు జరిపి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సంపద వంటి అంశాలు ప్రపంచానికి తెలిసే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఆవిష్కరిస్తే, నాయకులు తమ వ్యక్తిగత ప్రచారాల కోసం, తెలంగాణ ప్రజలకు ఇష్టం లేకున్నా, నియంత పోకడలను అవలంబిస్తూ, తెలంగాణ ప్రజలు బాధపడుతున్న, ప్రజలకు ఇష్టం లేకున్నా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పేద మహిళగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో కవులు కళాకారులు మేధావులు కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు ఆడబిడ్డల చిన్నంగా బతుకమ్మను గద్వాల పోచంపల్లి నేతన్న చీరను కరీంనగర్ వెండి మెట్టలను మెట్ట పంటలతో చూడగానే దండం పెట్టే విధంగా ఉండే తెలంగాణ తల్లిని తయారు చేశారు కానీ ఆ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది ప్రపంచంలో ఆలిని మార్చిన దుర్మార్గులు ఉండవచ్చు కానీ తల్లిని మార్చిన వ్యక్తులు ఉన్నారా రేవంత్ రెడ్డి పెట్టింది తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదు కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని అని కాంగ్రెస్ పార్టీ మూరు?లకు తెలంగాణ చరిత్ర తెలియదని ఫైర్ అయ్యారు.మాజీ సీఎం కేసీఆర్ దీక్షతో అప్పటి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేస్తే, సీమాంధ్రులు, తెలంగాణ ద్రోహులు కుమ్మక్కై ఆ ప్రకటన వెనుకకు తీసుకునే విధంగా కుట్ర చేసింది నిజం కాదని ప్రశ్నించారు. డిసెంబర్ 9న ప్రకటన చేసిన అప్పటి ప్రభుత్వం ఆరోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చినట్లా? అని విమర్శించారు. డిసెంబర్ 9న రాష్ట్ర%శీ% ఆవిర్భవించినట్లు హడావుడి చేస్తూ ఇదే రోజున సంబరాలు చేసుకోవాలని పాలకులు పిలుపునివ్వడం దేనికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలంగాణ ప్రజల గమనిస్తున్నారని, ఈ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లిని ఇక్కడి ప్రజలు కోరుకుంటలేరనే విషయాన్ని కాంగ్రెస్ సర్కారు గుర్తించాలని సూచించారు. మునుపటి తెలంగాణ తల్లిని ప్రజలు ఆరాధిస్తూ పూజలు చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివారెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్



తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా అమంగల్ మండల్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా శివారెడ్డిని కలవడం జరిగింది ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమని పోషించిందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నానరు. ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందిన వస్పుల శ్రీకాంత్ ని ఆయన నివాసంలో శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కీలకంగా నిలిచిందన్నారు. పార్టీ కల్పిస్తున్న అవకాశాలను నాయకులు సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. అదేవిధంగా యువతను క్రీడల్లోకి ఆహ్వానించాలని శివసేన రెడ్డి శ్రీకాంత్ కు సూచించారు యువతకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది.. అని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.. అనంతరం శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించారు అభినందించారు.

# కల్వకుర్తి శ్రీ మాతా పోచమ్మ దేవాలయానికి 50 వేల విరాళం




తొలి అడుగు, కల్వకుర్తి డిసెంబర్ 10: తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి %ం% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గత బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ మాతా పోచమ్మ దర్శించుకుని నూతన దేవాలయ నిర్మాణానికి 1,51,000/- విరాళంగా ఇస్తానని ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం అందులో ఆలయం భూమి పూజ సందర్భంగా 50,000/- వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం %ం% బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్,హన్మ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహ,సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్,బాలస్వామి,రాజు, కిష్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం: మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పత్యానాయక్



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 10: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా ఈరోజు అమంగల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ పార్టీలు మార్చినంత ఈజీగా తెలంగాణ చరిత్రను మార్చలేరని తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ మేధావులు విద్యార్థులు.తెలంగాణకు ప్రాణవాయువు బతుకమ్మని చెరిపేయడం మంచి పద్ధతి కాదని ప్రభుత్వాలు మారుతూ ఉంటే తెలంగాణ చరిత్రను మార్చ తూ ఉంటారా అని పత్య నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు యంగలి రఘు బాలస్వామి సురేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ వద్దే వెంకటేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లండన్ యాదయ్య.జగన్ గణేష్ బైరుపుల రమేష్ మహేష్ గణేష్ నాయక్ పూసల భాస్కర్, ఆనంద్, భయ్యా దేవేందర్, విక్రమ్ మహిళలు పాల్గొన్నారు

# జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పరీక్ష



తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లో జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో "12వ సంవత్సరం చూచి వ్రాయు పరీక్ష" నిర్వహించడం జరిగింది ఈ పరీక్షల్లో ఆమనగల్ మాడుగుల కడ్తల్ తలకొండపల్లి మండలాల నుండి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 6 7 8 9 10 తరగతుల నుండి తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు ఈ పరీక్ష "వాసవి కళ్యాణ మండపం "లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ ఎం ఈ ఓ పాండు పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో పఠన సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జ్ఞాన వాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రానంద్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ కోశాధికారి కాడిగె సత్యం ఫౌండర్ రంగారావు జిహెచ్ఎం రామనాథం మరియు నరసింహబిక్కుమళ్ళ, డాక్టర్ శ్రీనివాస్ యాదగిరి జగదీష్ నరసింహ శ్రీనివాస్ సతీష్ సురేష్ మూర్తి సాయిబాబా ప్రసాద్ రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని లు పాల్గొన్నారు.

## సమన్వయంతో సిఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి




తొలిఅడుగు, సిద్దిపేట, డిసెంబర్ 10 : మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో క్రీడాశాఖ మరియు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి సిఎం కప్ క్రీడల నిర్వహణ పై చర్చించి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ నెల 7 మరియు 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, నేటి నుండి 12 వతేది వరకు మండల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే 17, 18, 19 తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ మరియు స్పోర్ట్స్ స్టేడియంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడల జిల్లా స్తాయి పోటీలతో పాటు జిల్లా ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మెంటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ, భాక్సింగ్, సైక్లింగ్, జూడో, చెస్, కిక్ భాక్సింగ్, బేస్ బాల్, రేజ్లింగ్, నెట్ బాల్, వుషో, బ్రిలియడ్స్ క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతయిందని, జిల్లా స్తాయి క్రీడాలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్తాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు నిర్దేశించిన విధులను సమన్వయముతో నిర్వహించలన్నారు. క్రీడాప్రాంగణం తయారీ, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు, క్రీడాకారుల భోజన,వసతి, గ్రౌండ్ ను శుభ్రపరచడం, పీఈటి లను, క్రీడా సామాగ్రిని సమకుర్చడం, మెడికల్ క్యాంపు ఏర్పాటు, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి లోటు రాకుండా సమన్వయముతో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డీఓ మరియు జిల్లా క్రీడల అధికారి జయదేవ్ ఆర్యా, డిపీఓ దేవకీదేవి, జెడ్పి సిఇఓ రమేష్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డిఎం%ఆ%హెచ్ఓ పల్వాన్ కుమార్, డిఎస్సీడిఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంపై యావత్ తెలంగాణ ప్రజానీకం మండిపడుతుంది: కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



తొలి అడుగు, కల్వకుర్తి డిసెంబర్ 10: తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడానికి నిరసిస్తూ కల్వకుర్తి మున్సిపల్ పరిదిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీ పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం తెలంగాణ తల్లికి బి ఆర్ఎస్ నేతలు పాలభిషేకం చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చడం సరికాదన్నారు, ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం సాధారణ%శీ%గా ఉదన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్, బొజి రెడ్డి, సైదులు గౌడ్, బావాండ్ల మధు, తహెర్ అలి, నూనె శ్రీను, పార్టీ మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, రాములు, పార్టీ నాయకులు మరోజు మధు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ జడ్పిటిసి దశరథ నాయక్



తొలి అడుగు, కల్వకుర్తి డిసెంబర్ 10: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈరోజు కడ్తాల్ మండల కేంద్రంలోని దేవర చెరువు ఆవరణలో ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన కడ్తాల్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ , పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కడారి రామకృష్ణ ఇతర నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఆగము చేస్తున్న ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు ను ప్రజలు గమనిస్తున్నారని అదేవిధంగా నా తెలంగాణ కోటి రతనాల వీణా అన్న కవుల భావాలను విస్మరించే విధంగా రేవంత్ రెడ్డి మన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహం గా మార్చారు మార్పు మార్పు అనుకుంటే వాహనాల నెంబర్ ప్లేట్లలో మార్పు, తెలంగాణ రాజముద్ర లో మాకు, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పు ఈ మార్పుల వలన తెలంగాణ ప్రజలకు ఏమి వెసులుబాటు జరుగుతున్నది తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మార్పు అంటారు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చినటువంటి 420 హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా వేసే అడుగులను మార్పు అంటారు కానీ, రాష్ట్రంలో మీరు చేస్తున్న పరిపాలన ప్రజలను అభివృద్ధి చేసే దిశలో లేకపోగా వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండడం శోచనీయం కాబట్టి ప్రజల యొక్క బాగోగుల గురించి ఆలోచన చేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన గత కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోండి అని తెలియజేశారు. రాబోవు కాలంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని అదేవిధంగా తక్షణమే ప్రజాభివృద్ధికి మనోభావాలకు దెబ్బతీసే ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పనులను వాపసు తీసుకోవాలని మండిపడ్డారు.... ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైల 20వ వర్ధంతి సందర్భంగా రొట్టెలు మరియు పండ్లు పంపిణీ



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 10 : పరవాడ గ్రామంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు తండ్రి పరవాడ మాజీ ఎమ్మేల్యే కీఎఎ శేఎఎ పైల అప్పలనాయుడు(నాయుడుబాబు) 20 వ వర్ధంతి సందర్భంగా బొంకుల దిబ్బ యూత్ మరియు పైలా అభిమానులు ఆధ్వర్యంలో పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు , అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు రొట్టెలు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పైల అప్పలనాయుడు మనవడు పైల సాయి అప్పలనాయుడు, వార్డ్ మెంబర్లు పైల వెంకటరావు , పైల హరీష్ , వైఎస్ఆర్ సీపీ నాయకులు పైల అప్పారావు (టీవీ) , పైల అప్పలనాయుడు , పైల పైడంనాయుడు , చీపురుపల్లి శ్రీనివాసరావు ,గండి వాసు ,వర్రి నూకేంద్ర ,చుక్క కాశి , బొంకుల దిబ్బ యూత్ సభ్యులు , పైల అభిమానులు తదితరలు పాల్గొన్నారు.

## పరవాడ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు వర్ధంతి వేడుకలు

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 10 : పరవాడ గ్రామంలో రాష్ట్ర రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు తండ్రి పరవాడ మాజీ ఎమ్మేల్యే కీఎఎ శేఎఎ శ్రీ పైల అప్పలనాయుడు(నాయుడుబాబు) 20 వ వర్ధంతి సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద మంగళవారం నాడు వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మాజీ మంత్రి వర్యులు, వై.సి.పి విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,పెందుర్తి మాజీ ఎమ్మేల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి పైలా అప్పలనాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పరవాడ మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు 20వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైనటువంటి నివాళులర్పించే కార్యక్రమానికి వారి కుమారులు పైల శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు విచ్చేసి, కార్యక్రమం లో భాగస్వాములై వారి కుటుంబ సభ్యులు వారి శ్రేయోభిలాషులు వారి అభిమానులు తో కలిసి పాల్గొనడం జరిగిందని తెలిపారు. పరవాడ నియోజకవర్గ అభివృద్ధికి పైల అప్పలనాయుడు చేసినటువంటి కృషి ఎంతగానో కొనియాడాల్సిన అవసరం ఎంతో ఉందని ముఖ్యంగా వారి కుటుంబంతో అనేక దశాబ్దాలుగా మాకు ఉన్నటువంటి పరిచయాలు కానీ , పైల అప్పలనాయుడు ఈ ప్రాంతం మీద వారు వేసినటువంటి అభివృద్ధికి ముద్ర కానీ రానున్న తరాలకు వారు చూపించినటువంటి మార్గాన్ని వారి ఆశయాలని ముందుకు తీసుకు వెళ్లడం కోసం ఎప్పటికప్పుడు వారిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించి, భావితరాలకు వివరించేటువంటి కార్యక్రమం ఇటువంటి సందర్భాలలో చేయడం ద్వారా ఈ ప్రాంతానికి చేసినటువంటి కృషి , ముఖ్యంగా వారి ఈ ప్రాంతానికి చేసినటువంటి గుర్తింపు ఇవన్నీ కూడా తప్పకుండా రానున్నటువంటి కాలంలో భావితరాలకు దిక్సూచిగా, ముఖ్యంగా సోదరులు పైల శ్రీనివాస రావు రాజకీయంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో కానీ, పెందుర్తి నియోజకవర్గం లో కానీ తండ్రికి తగ్గ తనయుడు అన్నట్టుగా ముద్ర వేసుకొని సోదరుడు అదీప్ రాజ్ నాయకత్వంలో వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఎప్పటినుండో గడిచిన 13,14 సంవత్సరాలుగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వారు చేసినటువంటి కృషి , ఎప్పటికీ కూడా పార్టీ గుర్తు పెట్టుకుంటుందని, తప్పకుండా రానున్న కాలంలో మరింత గౌరవాన్ని వారి కుటుంబానికి ఇచ్చేటువంటి బాధ్యత కూడా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని వారు తెలిపారు. అనంతరం వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో బ్రెడ్, పండ్లు పైల అప్పలనాయుడు గారి మనవడు పైల సాయి అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి బొడ్డెడ ప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైల పూడి భగవాన్ జైరామ్, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ , సబ్బవరం ఎంపీపీ బొకం సూర్య కుమారి రాము నాయుడు, పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు , గండి రవి కుమార్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామనాయుడు, మాజీ జడ్పీటీసీ కోటాన రాము, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె.సి.ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, దళాయి నదియా, నియోజకవర్గ లో గల వై.సి.పి ముఖ్య నాయకులు , పరవాడ మండలంలో గల




సర్పంచ్ లు గొర్లి గోపి అమ్మలు,పెదిశెట్టి పూజ శేఖర్, వెన్నెల అప్పారావు, బోండా కనకరావు, కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, సిరిపురపు అప్పలనాయుడు,సబ్బవరపు నారాయణ మూర్తి, బోణి నాయుడు, ఎంపీటీసీ లు సప్ప ప్రభ సన్యాసిరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు ,పైలా కుటుంబ సభ్యులు,పైలా అప్పలనాయుడు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.